# సాహసం సేయరా డింభకా!



**వి. హరికృష్ణ**

సు డిగాలిలా లోనికి దూసుకొచ్చాడు మల్లెలరావు.
త నిదురలో ఉన్న తనూజ ఉలిక్కి పడింది ఆ
కిడికి. కళ్లు విప్పగానే ఆమె గుండె 'లబ్‌డబ్' వేగం
గింది. ఆశ్చర్యంతో, సంబరంతో.

ఆకాశం నుంచి ఊడిపడ్డ ఉల్కలా నూనూగు మీసాల
గాడు రీవిగా తన చెంతనున్నాడు.

'నువ్వేదైనా సాహసం చేసే దమ్ముందా? అలాగైతేనే
న్ను ప్రేమిస్తాను అన్నావ్ మొన్నోరోజు గుర్తుందా'
దుకోసం సింహంలాంటి మీ కుక్క బారినుంచి
వుగా తప్పుకున్నాను. ఇంత పెద్ద మేడను సైతం
లం రెండే రెండు గడకర్రల సాయంతో ఎక్కేశాను.
ి ఎన్టీఆర్, నేటి బాలకృష్ణ జానపద సినిమాల్లో
సాల్లాగే లేదూ"

మల్లెలరావు మాట పూర్తి చేయక మునుపే హఠాత్తుగా తనూజ తండ్రి వీరహనుమాను రంగంలోకి ప్రవేశించాడు.

భైరవ ద్వీపం సినిమాలో రాకుమారి అంతఃపురంలోకి వీరోచితంగా చొరబడిన హీరోలా తన గదిలో కొచ్చిన మల్లెలరావును చూసిన అదురులో నిండా రెండు పదుల వయసు దాటని మిసి మిసి బుగ్గల పాప, తనూజ పైట స్థానభ్రంశమైంది.

దాన్ని గూర్చి అప్పుడు పట్టించుకోనిదల్లా ఇప్పుడు కన్నతండ్రిని చూడ్డంతోనే ఆ అపసవ్యాన్ని సర్దుకొంది. (ఔరా జాణతనం!)

కూతురు ముందు పోజులు కొడ్తూన్న మల్లెలరావును కొరకొర చూశాడు వీరహనుమాను.

"గారడీలు చేసి బ్రతికే గవర్రాజుతో నిన్ను చాలా ఊర్లలో చూశాను. వాడితో నీ స్నేహం ఇలా గోడలు, మేడలు దాటను ట్రైనింగ్ కోసమా? చీప్ మనుషులతో సావాసాలు చేసే నీలాంటి తుంటరికి, లఫంగికి, నీచ్ కమీనేకి నా కూతుర్ని ఇవ్వను గాక ఇవ్వనురా! మా సీజర్ వచ్చి దారుణంగా చీల్చి చెండాడక ముందే నువ్విక్కడ్నుంచి మర్యాదగా వెళ్తావా... లేదా...!"

అతని బెదిరింపులకు మల్లెలరావు కించిత్ కూడా

తొణకలేదు. నరికదా గంభీర స్వరంతో 'నా ప్రాణాలు పోయినా మీ అమ్మాయిని వెంటాడ్డం మాత్రం మానను! ఆమెను నాకిచ్చి పెళ్లి చేయందే మీకూ మనశ్శాంతి ఉండనివ్వను!'

చెయ్యెత్తు భారీ ఆకారం, బొద్దు మీసాలున్న తండ్రి ముందు నిల్చి ఏనాడూ వాదించి ఎరుగదు తనూజ.

అలాంటి మనిషికి దీటుగా ఎదురు నిలబడి కొట్టొచ్చినట్లుగా మాట్లాడుతున్న మల్లెలరావు ధైర్యాన్ని చూస్తుంటే ఆమె కెంతో ముచ్చటేసింది.

తను టైప్ ప్రాక్టీస్ కెళ్తున్నప్పుడంతా వెంటపడ్తూ, 'ఐ లవ్ యు బేబీ!' డైలాగులు అబద్ధం - అవసరం గడుపుకొనే వేషాలే అనుకొంది ఇన్నాళ్లూ.

ఇప్పుడే అదే శాల్తీ తనకోసం ప్రాణాలు సైతం త్యాగం చేస్తానంటున్నాడు.

వ్వాహ్‌వా!...!

ఇలాంటి మగసిరి కలిగిన మగాడ్నేగా ఏ ఆడపిల్లయినా మనస్ఫూర్తిగా కోరుకునేది...

ఇలా 'ఆ యువకుని పై తనూజకు వెల్లువలా ప్రేమ తన్నుకొస్తూండగా ఆమె తండ్రికేమో అహం దెబ్బతింది. అతన్ని లెక్కచేయనట్లుగా మల్లెలరావు ప్రవర్తిస్తుంటే. 'ఆహ్హా! ప్రాణాలు పోయినా సరే నా కూతురు వెంటపడ్డం మాత్రం మానుకోవా? దాన్ని నీకిచ్చి పెళ్లి చేయకపోతే నాకు మనశ్శాంతి లేదా..అదీ చూస్తానురా...!' కళ్లురుముతూ పెద్దగా కేకేశాడు 'సీజర్!' అంటూ. అంతే!

'భౌ! భౌ! భౌ!'

భయంకరంగా అరుస్తూ మెట్లెక్కి త్రుటిలో పైకి వచ్చేసింది సీజర్.

మల్లెలరావు గడకర్రల ప్రావీణ్యంతో మేడ దాటేసి రోడ్డుపై పడ్డం కనురెప్పపాటులో జరిగిపోయింది.

అంతదాకా తనూజ దృష్టిలో అతను 'ఓ రాకుమారుడే!

'ఇంకా ఏం వీరోచిత దృశ్యాలు కంట పడుతాయోనని, కాచుక్కూర్చుంటే... డామిట్! కథ అడ్డం తిరిగింది... ఆమె ఉత్సాహం పై నీళ్లు చిలకరించినట్లుగా నిస్పత్తువగా తల వేలాడేసింది.

మళ్లీ తనే సర్దుకొంది ' ఈ సీజర్‌ను చూస్తే ఎలాంటి వారికైనా గుండెలు జారి పోగలవు. ఆ అబ్బాయి మంచి పనే చేశాడు పారిపోయి...' అనుకొంటూ.

'వీడో మగాడు! ప్రేమికుడూనూ... వెధవన్నర వెధవానీ! అపరాత్రొచ్చి మంచి నిద్రపాడు చేశాడు. జాగ్రత్తగా తలుపులు బిగించి పడుకోమ్మా! హ్హా...!'

మల్లెలరావును తిట్టుకొంటూ, ఆవులిస్తూ ఆగది దాటాడు వీరహనుమాను వెంట సీజర్ రాగా.

'ఛీ! ఈ నాన్న ఒకడు. పానకంలో పుడకలా మధ్యలో వచ్చి ఘట్టం రసాభాస చేశాడు. ప్రేమ డైలాగులు వల్లిస్తూ ఆపైనా ఒళ్లంతా ముద్దాడేవాడో.. బిగికౌగిలింతలో అలరించేవాడో... ఇంకేం చేసేవాడో...'


పచ్చి కొబ్బరంటి తన పరువానికి తగ్గట్లే ఆ రకమైన తూగుటుయ్యాల ఊహలతో అదోలా కైపుతో ఒళ్లంతా తేలితేలిపోతూండగా తనూజకు అటుపై నిద్ర పట్టలేదు.

పక్కపై అసహనంగా అటు ఇటు దొర్లుతూ ఉండిపోయింది.

★ ★ ★

"అయితే మీ మామాసురుడు అడ్డొచ్చాడంటావు! ఏం ఫర్వాలేదు. మనసుంటే మార్గమే లేకుండా పోదు శిష్యా! షరా మామూలుగానే రోడ్డు మీద నువ్వా అమ్మాయిని వెంటాడ్డం మానకు. నీ మాటలు, చూపుల మన్మథ బాణాలతో ఆ అమ్మాయి నీతో గుళ్లో పెళ్లికైనా సై అనేంతగా సీన్ నివ్వు! కూతురే నువ్వు కావాలని పంతం పట్టాంటే ఇంక మీ మామాసురుడేం చేస్తాడు...!"

గవర్రాజు వృత్తికి సంబంధించిన డోలు తీగెలు సవరించుకొంటూ ఉపాయం చెప్తూంటే డీలాగా నాలుక




చప్పరించాడు మల్లెలరావు.

"నీ మాటలు వినేందుకు బాగానే ఉన్నాయి గురు మహారాజ్! కానీ ఆచరణ దగ్గరే ఉన్న చిక్కంతా..."

"పాతాళభైరవి సినిమాలో మాయల ఫకీరు ఎన్టీఆర్‌తో పదే పదే 'సాహసం సేయరా డింభకా!' రాజకుమారి లభిస్తుంది...' అంటూంటాడా!? ఇప్పుడు నా స్లోగనూ అదే... అసలు ధైర్యమేలేనోడికి ప్రేమ-దోమల గొడవెందుకు చెప్పు? మల్లెపూలు చేతికి చుట్టుకొని వాసన చూస్తూ ఆ పిల్ల దారి నెళ్తూంటే లొట్టలేస్తూ కళ్లప్పగించు! అంతకు మించి ఏం చేయలేనని నువ్వే ఒప్పుకుంటున్నావు."

గురు మహరాజ్ ఎద్దేవా చేస్తూంటే అంతదాకా కూర్చునున్న వాడల్లా రోషంగా లేచి నిలబడ్డాడు మల్లెలరావు 'చూపిస్తా ! చూపిస్తా ! నా తడాఖా...' అంటూ.

"ఈ రోజుల్లో కుర్రకారంతా ఇంతే! లోపలేమో సంద్రమంత ఆశ. పైకేమో సాహసించలేరు. రోషం చూడబోతే రొయ్యకు లేదా బారెడు మీసం అన్నట్లు..."

ఈ మాటలు పైకి అనలేదు గవర్రాజా. శిష్యుడిచ్చే పాతిక, పరక ఇకపై ఇవ్వడేమోనన్న భీతికొద్దీ.

★ ★ ★

ఆనాడలా సాహసించి దరిచేరీ అవాంతరాలవల్ల కనుమరుగైన మువ్వ గోపాలుడు మళ్లీ తనను చేరక పోతాడా? తన సిగ్గును చిలికి చిలికి తల మునకలుగా ప్రేమామృతం పంచకపోతాడా? అని ఆశగా ఎదురు తెన్నులతో ఉన్న తనూజను కనీసం రోడ్డు పై కూడా రోమియో కల్సుకొనే ప్రయత్నాలు రోజులు గడుస్తూన్నా చేయకపోయే సరికి -

"ఇంతేనా ప్రేమికా నీ ధైర్యం... హ్హు ..!" అని నిట్టూరుస్తూన్న తనూజకు తెలియదు

తుఫాను ముందు ప్రశాంతతలా ఉన్నాడనీ, తలచినది సాధించేదాకా బబ్బునే అబ్బులు కాదనీ...

ఇట్టే పక్షం రోజులు గడిచి పోయాయి.

మల్లెలరావు ఊసు దాదాపుగా వదిలేసింది తనూజ.

'ఇంక నా గడప తొక్కను వాడికెన్ని గుండెలు... పిరికి గొడ్డు!' ఆమె తండ్రీ అతన్ని తేలిగ్గా అంచనా కట్టిన అదే అదను తనకు వీలుగా చేసుకున్నాడు మల్లెలరావు.

గడకర్రల ప్రావీణ్యంతో ఆ రాత్రే విజృంభించాడు. ఈ సారీ సూటిగా ప్రేయసి ముందు ప్రత్యక్షమయ్యాడు. ఆ రాత్రి సీజర్‌కు వేసే ఆహారంలో మీసాల మామగారు అలవాటుగా పుచ్చుకొనే పాలలో మత్తు మందు కలిసేలా పని మనిషికి లంచం ఇచ్చాకే అలా ధైర్యం చేయగలిగాడు. 'మళ్లీ వచ్చాను నీకోసం తనూజా! అందించవా నీ అనురాగ కాకినాడ కాజా! మీనాన్న కాదు కదా ఇంకా సీజర్ లాంటెదురైనా వెనుకాడడీ రాజా! చవిచూడు మరి నాతో మజా! ఈ వెన్నెల రేయంతా సద్వినియోగమే నా చక్కెర కూజా!'

అనుకోకుండా ఆ నవ మన్మధుడు ముందుకొచ్చి వాలడమే సంతోషం పట్టలేక మూర్ఛబోయేట్టుంటే -

# సాధు పురుషుని మర్యాద



## నైమిశం

నీలంరాజు లక్ష్మీ ప్రసాద్

బొఖారో దేశపు రాజ్యాధీశుడు, మహా సాధువుగా పేరొందిన బహాఉద్దీన్ నక్షబంద్‌ను ఒకమారు రాజధానికి వచ్చి తనను కలిసి పొమ్మని కబురంపాడు. ఆయన పంపించిన సందేశమిలా ఉంది. "మమ్మల్ని కలవడానికి ఒక దేశపు రాయబారి రానున్నాడు. ఆయన మాతో సమావేశమైనప్పుడు ఒక ముఖ్య విషయంపై సలహా సంప్రదింపులకు మీరు కూడా ఉంటే బాగుంటుంది. దయచేసి వెంటనే రండి".

అందుకు బహాఉద్దీన్ ఇలా సమాధానం పంపాడు. "నేను ప్రస్తుతం నివసిస్తున్న ఈ గ్రామాన్ని వదిలి రాలేను. నా ఆరోగ్యం ఈ ఊరి గాలి మీద ఆధారపడి ఉన్నది. మరి ఇక్కడి గాలిని జాడీలలో మూతపెట్టి రాజధానికి తీసుకు వచ్చే వీలులేనందున రాజాలను" అని రాసి ఉన్నది.

ఈ సమాధానాన్ని చూచి రాజు మొదట కొంత సంభ్రమానికి గురై, అటు తర్వాత కోపం తెచ్చుకున్నాడు. ఇలాంటి అమర్యాదకరమైన సమాధానం పంపినందుకు, బహాఉద్దీన్‌కు తన ఆక్షేపణ తెలియజేయాలని నిశ్చయించుకున్నాడు.

ఈలోగా రాజ్యానికి వస్తానన్న రాయబారి తన రాకను విరమించుకోవడం జరిగింది.. అందువల్ల అతడితో వ్యవహరించాల్సిన అవసరమే రాజుగారికి తొలగిపోయింది.

కొన్ని నెలల అనంతరం రాజు సభా భవనంలో సింహాసనం మీద కూర్చొనుండగా ఒక ఆగంతకుడు రాజును చంపేందుకు హఠాత్తుగా ఆయుధంతో ఆయన మీదికి దూకాడు. అదే సమయాన అక్కడికి విచ్చేసిన బహాఉద్దీన్ ఆ హంతకునిపై లంఘించి, ఒడుపుగా అతణ్ని నిరాయుధుణ్ని చేశాడు.

రాజు కృతజ్ఞతా భావంతో, "మీరు ఒకప్పుడు నాకు అమర్యాద చూపించినప్పటికీ, మీకీనాడు ఋణపడి ఉన్నాను బహాఉద్దీన్ మహాశయా!" అన్నాడు.

"ఏ సమయాన ఎక్కడ అవసరమో, ఆ సమయాన అక్కడ కనిపించడమూ, ఎలాగూ వెంచేయని రాయబారులకై వ్యర్థంగా వేచి ఉండకపోవడమూ, భూతభవిష్యవర్తమాన లెరిగిన సాధుపురుషులు పాటించే మర్యాద" అని సమాధానమిచ్చాడు బహాఉద్దీన్ తాపీగా.

●

---

అబ్బాయిగారి రసగంగ ఆశుకవితకు ఇంకా ఒళ్లు మరిచి పోయింది తనూజ.

ఆ తత్తరపాటు, మోయలేనంత పరవశంతో ఏదో చెప్ప నోరు తెరవబోయింది తనూజ.

చటుక్కున ఆమె పెదవులపై ముద్దు ముద్రవేశాడు ప్రేమికుడు.

అబ్బ!

తేనె చప్పరించినట్లే ఉంది..

గొంతు మూగబోయి ఆహాయిలో అరమోడ్పు లయ్యాయి ఆమె కళ్లు.

ఆమె నడుం చుట్టూ చేతులేసి బిగియార కౌగిలించుకున్నాడతను.

ఆపై ఆడ మగల మధ్య సృష్టి ఇచ్చిన మధురిమను సార్థకం చేశాడు.

అతన్ని తోస్తున్నట్లే, ముడుచకుంటున్నట్లే, బిగుసు కుంటున్నట్లే మరో వంక జాణతనంగా అన్ని కోణాల్లో ప్రియునికి సహకరించింది తనూజ.

'మన పెళ్లయ్యేందుకు ఇది ఆరంభ పథకం! మరువలేని తీపి తాయిలం ఇచ్చిన నిన్ను విడిచి ఉండలేను ప్రియా!" వీలు చూసుకు మళ్లీ వస్తాగా...'

సమ్మోహనంగా తనూజ చూస్తూనే ఉంది. 'గురు మహరాజ్‌కీ జై!' అంటూ కనుమరుగయ్యాడు తన చంద్రుడు.

ఆ స్వేచ్ఛా విహారానికి ఫలితంగా తను గర్భవతయింది.

'ఒరేయ్ భడవా రాస్కేల్! నిన్ను తక్కువ అంచనా వేసుకొన్నందుకు ఏకంగా నా కొంపే ముంచావ్ గదరా!' తండ్రి తల పట్టుకొని వాపోతుంటే చూడలేక పోయింది కూతురు.

పక్కన కూర్చొని అనునయించింది "వాళ్లకుటుంబం వివరాలన్నీ నాకు చెప్పాడు నాన్నా! వాళ్లకూ మన్లాంటి మేడే ఉందిట! నీకు మల్లె వాళ్ల నాన్నకూ పెద్ద మీసాలున్నాయట! మన సీజర్ లాంటిదే వాళ్లింట్లోనూ ఉందిట..."

"అవునామ్మా! మరి అతగాడు ఈ మాట ఆనాడే చెప్పుండాల్సింది. మన హోదాకేం తీసిపోడని. గట్టి వాడే మొత్తానికి. రేపే వాళ్లింటికి వెళ్తాను. మీ పెళ్లికి ముహూర్తం పెట్టిస్తాను. ఇప్పుడు నా కెంతో ఆనందంగా ఉందమ్మా...!"



**కాలం ...**

డాక్టర్ : అరెరె చాలా పెద్ద గాయం అయితే ఇంతకాలం ఎందుకు ఊరుకున్నావ్?

పేషెంట్ : కాలం మాన్పుతుందనుకొన్నాను డాక్టర్

డాక్టర్ : ???

కలపర్తి సత్యం (ఏలూరు)

ఇక్కడిలా తండ్రీ కూతుర్లు మాట్లాడు కొంటుంటే అక్కడ మల్లెలరావు తన విజయాన్ని పురస్కరించుకొని గవర్రాజుకు సాష్టాంగ నమస్కారం పెడ్తున్నాడు.

'జై గురుమహారాజ్‌కీ! ఇదంతా నీ శిష్యరికం వల్లనే సాధించగలిగాను...' అంటూ.

'వెయ్యి అబద్ధాలు చెప్పయినా ఓ పెళ్లి జరిపించ మన్నారు పెద్దలు. రెండే రెండు గడ కర్రల సాయంతో నీ పెళ్లి జరిగేందుకు నేను దోహద పడ్డాను. గురదక్షిణగా నాకే మిస్తావ్ మరి...' చిల్లర దండుకునే తన గారడీ బుద్ధి పోనిచ్చుకోలేదు గవర్రాజు.

"నాకు పుట్టబోయే కొడుకును నీ శిష్యుడుగా చేస్తాను! నా గురు భక్తికి ఇంతకు మించిన నిదర్శనమేం కావాలి గురు మహారాజ్?"

"అదెప్పటి మాటో కదా? అంతదాకా నా కడుపు నింపుకునే మార్గం? నువ్వేమో చక్కని చుక్కనే చూసుకొన్నావు. ఇక నా ముఖమేం చూస్తావ్..."గవర్రాజు దిగాలుగా ముఖం పెట్టాడు.

"నీకేం ఫర్వాలేదు గురు మహారాజ్! ఒంట్లో ఓపికున్నంత కాలం నీ వృత్తి చూసుకో! ఎటూ భార్య పోయినోడివి, సంతులేని ఏకాకివి గనుక ఆపైన నీ కెవరు దిక్కెవరంటావేమో... నాగూటికి చేరుకో! నీజీవితాంతం ఏలోటు లేకుండా నేను చూసుకొంటాను..."

"అలా అన్నావ్ బావుంది! పిల్లా పాపలతో, ఆయురారోగ్యాలతో నీ కుటుంబాన్ని ఆ సర్వేశ్వరుడు చల్లగా చూస్తాడు..." ఆనందంగా శిష్యుని ఆశీర్వదించాడు గవర్రాజు.

●